ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శనివారం | 12 జులై, 2025 | పేజీలు :08

## విద్యార్థుల సంక్షేమమే ప్రాధాన్యం



మెయిన్‌లో...

# ప్రభుత్వ ఐటిఐలో ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహణ

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జూలై 14న అగ్నివీర్ ఎస్.ఏ.సి.జి.డి అభ్యర్థులకు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ లో ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అగ్నివీర్ ఎస్.ఎస్.సి. జిడి అభ్యర్థులకు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ లో జూలై 14న 18 రకాల మెడికల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అభ్యర్థులకు కళ్ళు, పళ్ళు, చెవి, ముక్కు సంబంధించిన పరీక్షలను ప్రముఖ వైద్య నిపుణులు చేస్తారని,హైట్ ,వెయిట్ చెస్ట్ లాంటి పరీక్షలను మాజీ సైనికులు నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా అభ్యర్థులకు ఏమైనా చిన్నచిన్న మెడికల్ సమస్యలు ఉన్నచో వాటిని అధిగమించి వారు మెడికల్ పరీక్షలు ఉత్తీర్ణత సాధించడానికి పూర్తి అవకాశం ఉంటుందని తద్వారా అధిక సంఖ్యలో యువత సైన్యం , పారా మిలీటరీ బలగాలలోకి వెళ్లవచ్చని అన్నారు.ఉచిత మెడికల్ క్యాంపు కార్యక్రమాన్ని యువత వినియోగించుకొని సైన్యంలో సేవలందించాలని జిల్లా కలెక్టర్ కోరారు . యువత కోసం నిర్వహించే ఈ వైద్య పరీక్షల నిమిత్తము ఏ అభ్యర్థి నుండి ఎలాంటి డబ్బులు తీసుకోవడం జరగదని,ఈ వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా ఉంటాయని,ఈ అవకాశాన్ని వినియోగించదల్చుకున్న యువత తప్పకుండా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ నిమిత్తం ఇతర వివరాలకై 8886304040, 9573688952 నెంబర్లను సంప్రదించగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## నిబంధనల ప్రకారం

# నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలు సీజ్



### ఎస్పి అశోక్ కుమార్

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ నంబర్ లేని, నంబర్ ప్లేట్ దాచిన, కొన్ని నంబర్లు తొలగించిన వాహనాలను గుర్తించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది వివిధ టీంలు గా ఏర్పడి ఏక కాలంలో ముమ్మర తనిఖీలు చేసారు. వాహనాల తనిఖీ చేయగా ఇందులో సరైన నెంబర్ ప్లేట్స్ లేని 316 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలను, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి వాటికి సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన తర్వాత వాహనాలను విడిచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... నిబందనలకు విరుద్దంగా ఇష్టారీతిన వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం కొందరు వాహన దారులు ట్రాఫిక్ ఈ చలాన్ నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నంబర్ తో పాటు తప్పుడు నంబర్ లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆయా నంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు, డిజైన్లు, పదాలు, అక్షరాలు గుర్తించలేనంతగా ఉంటున్నాయి. కొందరు కావాలనే వాటిని తొలగించడం నంబర్ గుర్తించకుండా నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారు. వాహన తనిఖీల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కావున జగిత్యాల జిల్లా పరిదిలోని ప్రజలు అందరు తమ వాహనాల నెంబర్ ప్లేట్స్ నిబందనల ప్రకారం బిగించుకోవాలని, లేని పక్షంలో వాహనాలపై నంబర్ లేకుండా, నిబందనలకు విరుద్దంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసి వాహనం నడిపితే వాహనదారుడి పై ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా ఈ యొక్క తనిఖీలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని కావున జిల్లా పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కోరారు.

## ఢిల్లీ వేదికగా తెలంగాణ సంస్కృతి,

# సంప్రదాయాల కనుల పండుగ

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** దేశ రాజధాని న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ ట్రైనింగ్ (సిసిఆర్‌టి) ఆతిథ్యం ఇస్తున్న "రోల్ ఆఫ్ పప్పెట్రీ ఇన్ ఎడ్యుకేషన్ ఇన్ లైన్ విత్ ఎన్ఇపి2020" కార్యక్రమం దేశంలోని వివిధ రాష్ట్రాల ఉపాధ్యాయులకు శిక్షణను అందిస్తోంది.ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా,పాల్గొనే రాష్ట్రాలు తమ ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలను ప్రదర్శిస్తున్నాయి. ఈ క్రమంలో, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయులు, పరదర్శించిన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఘట్టం దేశం నలుమూలల నుండి వచ్చిన అతిథులు, శిక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, రాష్ట్ర పండుగలు,రాష్ట్ర చిహ్నాలు, పుణ్యక్షేత్రాలు, సాహిత్యంకవులు,ప్రసిద్ధ వ్యక్తులు వంటి అంశాలను అద్భుతంగా ఆవిష్కరించి, తెలంగాణ గొప్పదనాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఉపాధ్యాయులు ప్రదర్శించిన ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర విశిష్టతను, గొప్ప సంస్కృతిని, సుసంపన్నమైన వారసత్వాన్ని ప్రతిబింబించింది. తెలంగాణ ఉద్యమం నుంచి రాష్ట్ర ఆవిర్భావం వరకు జరిగిన పరిణామాలు, బతుకమ్మ, బోనాలు వంటి రాష్ట్ర పండుగల ప్రాముఖ్యత, కాకతీయుల వారసత్వం,అద్భుతమైన పుణ్యక్షేత్రాలు, ప్రాచీన, ఆధునిక కవుల సాహితీ సంపద, కళాకారులు, వీరులు వంటి ప్రముఖ వ్యక్తుల గురించి వివరంగా వివరించారు. ఈ ప్రదర్శన తెలంగాణ చరిత్ర,సంస్కృతిని తెలియజేయడంతో పాటు, ప్రేక్షకులకు ఒక వినూత్నమైన అనుభూతిని పంచింది. ఈ ప్రదర్శనలో నిర్మల్ నుండి ఎల్మల ప్రవీణ్ కుమార్, ములుగు నుండి రాజేష్ కుమార్, స్వప్న, జగిత్యాల నుండి రమేష్, విజయ్ కుమార్, మంచిర్యాల నుండి ఆర్.దిలీప్ కుమార్, యాదాద్రి నుండి రమేష్, వికారాబాద్ నుండి ఈశ్వరరావు,మెదక్ నుండి కవిత, సంగారెడ్డి నుండి సఫియా సుల్తానా పాల్గొన్నారు. ఈ ఉపాధ్యాయ బృందం సమష్టి కృషి ఫలితంగా తెలంగాణ వైభవాన్ని ఢిల్లీ వేదికగా ఘనంగా చాటిచెప్పగలిగారు.వారి ప్రదర్శన అన్ని వర్గాల ప్రజల ప్రశంసలు అందుకుంది.తెలంగాణ రాష్ట్ర సంస్కృతి,కళలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయి.



# వరి నారుమడిలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్:** వరి నాడుమడిలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై మండల వ్యవసాయాధికారి రామకృష్ణ రైతులకు అవగాహన కల్పించారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని ఆరెగూడ, మోసం గ్రామాలలో వరి నారుమల్లను పరిశీలించి రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. వరి నారుమడికి ఒకటి నుంచి రెండు కిలోల డిఎపి, అరకిలో పోటాష్ వేయాలని సూచించారు. వర్షాలు ఎక్కువ వచ్చినప్పుడు నీరు నిల్వ ఉండి నారు నీటిలో మునికి కుళ్లిపోకుండా కాలువల ద్వారా తీసివేయాలని, ముఖ్యంగా నారుమల్లలో ఐరన్, జింకు సూక్ష్మ పోషకాల లోపం ఎక్కువగా ఉంటుందని, నివారణకు బాగా చివికిన పశువుల పేడను నారుమడి తయారు చేసుకున్నప్పుడు బురదలో వేసుకోవాలని తెలిపారు. లోపలక్షణాలు కనిపించినప్పుడు సూక్ష్మ పోషకాలు మిశ్రమం ఐదు గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి వరి నారు పై పాటుగా పిచికారి చేసుకోవాలని సూచించారు. నారు తీసి పొలములో నాటడానికి వారం రోజుల ముందుగా ఎకరా నారు మడికి 750 గ్రాముల కార్బొఫ్యురాన్ గులికలు పలుచగా నీరు ఉంచి చల్లుకోవాలని తద్వారా ప్రధాన పొలంలో కాండం తొలుచు పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చని, పురుగు మందులు పిచికారి రూపంలో రైతుకి పెట్టుబడి కూడా తగ్గుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/తాండూరు:** తాండూరు మండలంలో పదవీ విరమణ పొందిన అంగన్‌వాడీ టీచర్, ఆయాలను శుక్రవారం కొత్తపల్లి రైతు వేదికలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రహూఫ్ ఖాన్ పాల్గొన్నారు. మాదారం అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా పనిచేసిన అనసూయతో పాటు, తాండూరు ఐబి ఏరియా, కిష్టంపేట 2, కిష్టంపేట 4, బోయపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయాలుగా సేవలందించిన చిన్నక్క, లక్ష్మి, శంకరమ్మ, తారలను అధికారులు సత్కరించారు. ఈ సందర్భంగా రహూఫ్ ఖాన్ మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల్లో నిబద్ధతతో పనిచేసి సేవలందించడం గొప్ప విషయమని, వారి సేవలను కొనియాడారు. ఏ ఉద్యోగికైనా పదవీ విరమణ సాధారణమే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ స్వరూప రాణి, సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## మొరాయిస్తున్న గమ్యం యాప్.. సమాచారం లేక ప్రయాణికుల అవస్థలు

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ప్రజలు ప్రయాణానికి వినియోగించే 'గమ్యం' యాప్ పని చేయకపోవడంతో రవాణా సమాచారం లేక ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. బస్సుల సమయాలు, మార్గాలు, రాకపోకల వివరాలను అందించే ఈ యాప్ గత కొద్ది రోజులుగా సాంకేతిక కారణాలతో సేవలందించకపోవడం వల్ల ప్రయాణీకులకు ఇబ్బందికరంగా మారింది. ఈ యాప్‌పై ఆధార పడి రోజువారీ ప్రయాణాలు చేసే ఉద్యోగులు, విద్యార్థులు, సాధారణ ప్రజలు బస్సుల సమయాలు తెలియక గంటల తరబడి బస్టాండ్ల వద్ద వేచి ఉండాల్సి వస్తోంది. మార్గాల వివరాలు లభించకపోవడంతో కొన్ని సందర్భాల్లో వారు విసుగు చేందుతున్నారు. యాప్ పనిచేయకపోవడం వెనుక కారణాలు ఇప్పటివరకు అధికారికంగా వెల్లడించలేదు. సమస్య ఎప్పుడు పరిష్కారం కానుందనే దానిపై కూడా స్పష్టత లేదు. ప్రజలకు అవసరమైన రవాణా సమాచారం లేకపోవడం వల్ల ప్రయాణాలపై భరోసా తగ్గిపోతోంది. ఇప్పటికైన సంబంధిత రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకొని యాప్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

## సిఇఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ల రికవరీ



**ప్రజాపక్షం/వాంకిడి:** వాంకిడి మండలంలోని కన్నార్గం గ్రామానికి చెందిన ఆనందరావు, చిన్ను అనే ఇద్దరు వ్యక్తులు పోగొట్టుకున్న రియల్‌మీ మొబైల్ ఫోన్‌లను వాంకిడి పోలీసులు విజయవంతంగా రికవరీ చేసి వారికి అప్పగించారు. బాధితులు వాంకిడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ఈ మొబైల్ ఫోన్‌లను గుర్తించారు. ఈ సందర్భంగా వాంకిడి ఎస్ఐ. ప్రశాంత్ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ పోయినా లేదా దొంగిలించబడిన వెంటనే ప్రజలు త్వరగా స్పందించి సిఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని, అలా చేయడం వల్ల మొబైల్‌ను గుర్తించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ మొబైల్స్ ట్రేస్ చేయడంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ కానిస్టేబుల్ నయీమ్‌ను ఎస్ఐ. ప్రశాంత్ అభినందించారు.

## పిల్లలలో విద్యపట్ల ఆసక్తి పెంపొందించాలి



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్:** పిల్లలలో విద్యపట్ల ఆసక్తి పెంపొందించాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రాస్పల్లి శాఖ మేనేజర్ కాట సాయి చరణ్ అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలం జీడిచేను గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఐడి కార్డులు, టైలు, బెల్టులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి చాన్నారులే రేపటి భవిష్యత్ పౌరులు అని, పిల్లలలో విద్యపట్ల ఆసక్తి పొందించాలని తెలిపారు. వారికి అవసరమైన సౌకర్యాలు అందించాలని తమవంతు సహాయంగా విద్యార్థులకు ఐడికార్డులు, టైలు, బెల్టులు అందించడం అదృష్టమని అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు పుల్లూరి బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహిస్తు విద్యాభ్యాసం చక్కగా సాగేలా మేనేజర్ అందించిన విరాళాలు ఎంతో ఉపయోకరంగా ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లావణ్య, భాగ్య శ్రీ, అక్షిత తదితరులు పాల్గొన్నారు.

## యువత సమాజానికి మేలు చేసేందుకు కృషి



**ప్రజాపక్షం/ సిర్పూర్ టి:** యువత మాదకద్రవ్యాలపై అవగాహన పెంచుకొని సమాజానికి మేలు చేసేందుకు కృషి చేయాలని కాగజ్‌నగర్ డిఎస్‌పి రామానుజం అన్నారు. శుక్రవారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు, సిర్పూర్(టి)లోని సోషల్ వెల్ఫేర్ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రాంగణంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను డిఎస్‌పి రామానుజం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ, క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడతాయని, విద్యార్థుల్లో స్ఫూర్తి, క్రమశిక్షణ, ఏకత్వం పెంపొందేలా చేస్తాయని పేర్కొన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు ఇటువంటి పోటీలు ప్రోత్సాహకరమని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం లేదా సరఫరా ఉన్నట్లు తెలిసినపుడు వెంటనే 1908 లేదా 87126 70551 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ పోటీల్లో మండలంలోని పలు గ్రామాల నుండి 12 వాలీబాల్ బృందాలు పాల్గొన్నాయి. ప్రారంభ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఎస్ఐ కమలాకర్, సిబ్బంది, పోలీస్ అధికారులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవసరం




**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని టిజిఎన్‌పిడిసిఎల్ డైరెక్టర్ ఆపరేషన్స్ మధుసూదన్ తెలిపారు. శుక్రవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అవసరమైన అన్ని రకాల పరికరాలు సరఫరా చేయడం జరుగుతోంది. జిల్లాలోని ప్రతి సబ్ స్టేషన్‌కు ప్రత్యామ్నాయ లైన్లు ఉండేలా చర్యలు తీసుకోవాలి. ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్లను తగ్గించేందుకు మెయింటెనెన్స్ పనులను వేగవంతం చేయాలి. అన్ని లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా పరీక్షించి, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి వెంటనే సరిచేయాలి. ఉద్యోగులు పనిచేసే సమయంలో భద్రత పరికరాలను తప్పనిసరిగా వాడాలి. అన్ని అభివృద్ధి పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో చీఫ్ ఇంజినీర్ ఆపరేషన్ 1 అశోక్, డిఇఇలు, ఎడిఇలు, ఎఇలు, సబ్ ఇంజనీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**ప్రజాపక్షం / జన్నారం:** జన్నారం మండలంలోని అక్కపెల్లిగూడ, ఓల్డ్ పొనకల్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం పిసిఆర్ (పూర్ణచందర్‌రావు) ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ, అక్కపెల్లిగూడ ప్రాథమిక పాఠశాలలోని 25 మంది విద్యార్థులకు, పొనకల్ ప్రాథమిక పాఠశాలలోని 12 మంది విద్యార్థులకు పిసిఆర్ ఫౌండేషన్ ద్వారా బ్యాగులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాగుల శంకర్, ప్రశాంత్, మూల భాస్కర్ గౌడ్, గంగన్న యాదవ్, దుర్గం తిరుపతి, పాఠశాలల హెడ్‌మాస్టర్లు జాజల శ్రీనివాస్, రాజేశం, టీచర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటిసి స్థానం పేరు మార్చితే ఎన్నికలను బహిష్కరిస్తాం

**ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ :** ఎంపిటిసి స్థానం పేరును యథాతథంగా కొనసాగించకపోతే రాబోయే ఎన్నికలను బహిష్కరిస్తామని పెంచికల్‌పేట్ గ్రామ యువకులు అధికారులకు స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఎన్నికల డిప్యూటీ కమిషనర్ సత్యవాణిని కలిసి వినతి పత్రం అందజేశారు. తమ గ్రామం పేరును ఎంపిటిసి స్థానంలో యథావిధిగా ఉంచాలని, మారిస్తే గ్రామస్తులంతా ఎన్నికల్లో పాల్గొనబోమని హెచ్చరించారు. వినతి పత్రం సమర్పణలో అనీఫ్, తిరుపతి, రహీం, భూమేష్, సాయి, హరీష్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలి

**ప్రజాపక్షం / కాగజ్ నగర్:** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కోరారు. కాగజ్ నగర్ మండలంలోని విద్యా సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయి కృష్ణ మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు పెంచి తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని, వెంటనే పెంచిన ఫీజులను తగ్గించాలని, అర్హత లేని ఉపాధ్యాయులను తక్కువ జీతాలతో నియమిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని, కనీస సౌకర్యాలు లేని పాఠశాలలను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని, అనుమతులే లేకుండా నడుస్తున్న పాఠశాలలను నిలిపివేయాలని తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల అనేక ప్రభుత్వ పాఠశాలల్లో నీరు నిలిచిపోయి విద్యార్థులు నడవలేని పరిస్థితి ఏర్పడిందని, ఇది రోగాల కారణమయ్యే ప్రమాదం ఉన్నందున తక్షణమే చర్యలు తీసుకోవాలి. మండలంలోని పాఠశాలల్లో సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కొట్రంగి కార్తీక్, నాయకులు దేవిశ్రీ ప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** బిసి లకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎంపీటీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడిల కుమార్ గౌడ్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్,సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య,రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో బిసి పిఎఫ్,బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో నాయకులు మాట్లాడుతూ,ఎన్నికలకు ముందు చెప్పిన కామా రెడ్డి,డిక్లరేషన్,స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఏస్తమని చెప్పడం బీసీ లను మోసం చేయడమే అన్నారు.హైదరాబాద్ లో జరిగే క్యాబినేట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని,33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు.

ఇచ్చిన మాట తప్పి..ఎన్నికలకు జీ.ఓ.ల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.స్టేట్ కార్పొరేషన్ చైర్మన్‌లలో కూడా 42 శాతం బీసీలకు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని బిసి సామాజిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి ఈ నెల 15న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీసీ బిడ్డలతో బిసి ల మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు.ఈ మహా ధర్నాకు బిసి ల నుండి అన్ని సంఘాలు,ప్రజలు,వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే,ఎంపీల వరకు రాజకియపార్టీల కతీతంగా ఉమ్మడి నిర్మల్ జిల్లాతో పాటు,రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి పెద్దయెత్తున పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అనంతరం హైదరాబాద్‌లో ఈ నెల 15న ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీల మహా ధర్నా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడీల కుమార్ గౌడ్,ప్రణీల్ చందర్,సుర్వి యాద రవీందర్ జెపి కో ఆప్షన్ మెంబెర్ సుభాష్ రావు సుప్ప ప్రకాష్,మారుగొండ రాము,లక్ష్మణా చారి,పూదరి నరహరి,విశాల్,కపిల్,సయాం,శ్రీనివాస్,తమ్మన్నగారి సంగన్న,సిద్ధగోని శ్రీనివాస్,వల్లూరి వీరేష్,నవీన్,సాగర్,రాజేష్,మేకల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుండి రోడ్డుకు తక్షణం మరమ్మత్తులు చేయాలి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** వర్షాకాలం నేపథ్యంలో గుండి రోడ్డుపై ఏర్పడిన గుంతలకు తక్షణమే మరమ్మత్తులు చేయాలని జిల్లా మానవ హక్కుల కమిటీ కోరింది. ఆసిఫాబాద్ నుంచి గుండి గ్రామానికి వెళ్లే రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలంటూ శుక్రవారం కలెక్టరేట్ ఏఓ కు జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ కమిటీ సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో నీరు నిలిచిపోవడం వల్ల ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడేలోపే సమస్యను పరిష్కరించాలి. గుంతలకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి అని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఏఓ ఈ విషయాన్ని సానుకూలంగా స్వీకరించి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## పంట నష్టం ప్రాంతాలను పరిశీలించిన ఎంపిడిఓ

**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్:** ప్రాణహిత బ్యాక్ వాటర్ వల్ల పంట నష్టం జరిగిన గ్రామాలను పరిశీలిస్తూ నష్టపోయిన రైతులను ఎంపిడిఓ పరామర్శించారు. శుక్రవారం పెంచికల్‌పేట మండలంలోని మారుమూల గ్రామాలైన కమ్మర్గాం, మురళీగుడా పంచాయతీలను ఎంపిడిఓ సందర్శించి నష్టపోయిన పంట పొలాలను ప్రత్యక్షంగా పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ భారీ వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ఎవరూ ప్రవాహానికి గురైన ప్రాంతాలకు వెళ్లకూడదని, నదీతీరాలు, వాగులు వద్ద చేపల వేటకు, ఇతర పనుల కోసం వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పంట నష్టం జరిగిన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపిడిఓ, సదరు వివరాలను మండల వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్లి తగినట్లుగా సర్వే నిర్వహించాలంటూ ఆదేశించారు. ఈ పర్యటనలో పంచాయతీ కార్యదర్శులు రాకేష్, గణేష్, ప్రశాంత్, రాజ్ బోష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడలిస్ట్ మాణిక్య దేవికి సిపిఐ అభినందనలు

**ప్రజాపక్షం/నిర్మల్/అదిలాబాద్:** సౌత్ ఏషియన్ యూత్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025 లో గోల్డ్ మెడల్ సాధించిన మాణిక్య దేవిని సీపీఐ అదిలాబాద్ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి,సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముడుపు నళిని రెడ్డిలు ఘనంగా సత్కరించారు.హైదరాబాద్ లోని సీపీఐ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో,మాణిక్య దేవికి బొకే అందించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ,మాణిక్య దేవి సాధించిన విజయం తెలంగాణ రాష్ట్రానికి,ముఖ్యంగా అదిలాబాద్ జిల్లాకు గర్వకారణమని ప్రశంంచారు.ఆమె క్రీడా స్ఫూర్తిని,పట్టుదలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించి దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సన్మానం మాణిక్య దేవికి మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చిందని క్రీడల్లో యువతకు మద్దతు ఇవ్వాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తుందని వారు పేర్కొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని 1వ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలకు రెండవ శనివారం రోజు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది.సబ్‌స్టేషన్‌లో నిర్వహించనున్న మరమ్మతుల కారణంగా ఈ పవర్ కట్ ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ విద్యుత్ అంతరాయం కొనసాగుతుంది. ఈ ప్రభావం చూపనున్న ప్రాంతాలు ఓల్డ్ బస్‌స్టాండ్, బుధవార్ పేట్, నగర్వేషరవాడ, బాగులవాడ, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం, జుహ్రానగర్, ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం,ప్రియదర్శిని నగర్, ఏరియా హాస్పిటల్, బర్కత్‌పుర, డాక్టర్స్ లైన్, కస్బాకమల్ టాకీస్, రాయల్ బిల్డింగ్,చింతకుంటవాడ, గాంధీచౌక్, ద్యాగవాడ, పినజరిగుట్ట, చిక్కడపల్లి, ఇంద్రానగర్, గొల్లపేట్, శాస్త్రీనగర్, చైన్ గేట్, మదీనా కాలనీ,ఇరిగేషన్ ఆఫీస్, సాగర్ కాలనీ, భాగ్యనగర్,రామ్‌నగర్, ఆస్రా కాలనీ, ఎన్‌టీఆర్ మార్గ్, బోయవాడ, నటరాజ్ నగర్ మరమ్మతు పనులకు సహకరించాలని, తద్వారా నిరంతర విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చూడవచ్చని విద్యుత్ శాఖ అధికారులు వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

## నూతన మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండల నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రాథోడ్ నారాయణ, ఉపాధ్యక్షులుగా సోన్న నవీన్, గౌరవ అధ్యక్షులుగా ఆకులు అశోక్, ప్రచార కార్యదర్శిగా నలిమేల పోతన్న, జనరల్ సెక్రటరీగా జాదవ్ రామారావు,క్యాషియర్ గా సతీష్, సలహాదారులుగా ఆజార్, గాజుల శ్రీకాంత్, కొప్పుల ప్రమోద్, శోభన్ రెడ్డి, సృజన్ రెడ్డి, ఫహియుద్దీన్, సాయి ఆడే, లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ, ప్రాతికేయుల మిత్రుల సమస్యలపై సంఘ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. నా పై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పాత్రికేయ మిత్రులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## డ్రైడే తో వ్యాధులు దూరం..

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్:** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం తర్లపాడ్,ఎక్బాల్ పూర్ గ్రామాల్లో ఎంపీఓ చిక్యాల రత్నాకర్ రావు పర్యటించారు.శుక్రవారం డ్రైడే లో భాగంగా ఎంపీఓ రత్నాకర్ రావు ఎక్బాల్ పూర్ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి నిల్వ నీటిని పారబోశారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని ట్యాంకు,టైర్లు డ్రమ్ముల వంటి పాత్రల్లో నిల్వ నీరు లేకుండా చూడాలని,ఇంటి అవరణలో నీరు నిల్వ ఉండడం వల్ల లార్వాలు పెరిగి ధోమలు ప్రభలుతాయని గ్రామస్థులకు డ్రైడే పట్ల అవగాహన కల్పించారు.అనంతరం తర్లపాడ్ గ్రామంలో పంచాయతీ సిబ్బంది చేత గ్రాస్ కటర్ మెషిణ్ తో రోడ్డు కిరువైపులా పిచ్చి మొక్కలు,గడ్డి తొలగింపు పనులను చేయించారు వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్య పనులను సక్రమంగా చేపట్టాలని పంచాయతీ కార్యదర్శిలకు సూచించారు.పంచాయతీ కార్యదర్శులు అమీర్ హుస్సేన సిబ్బంది త పాల్గొన్నారు.

## మండల వాసులకు డాక్టరేట్

**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండల వాస్తవ్యులకు శుక్రవారం హైదరాబాదులో జరిగిన కాంక్రీట్ యూనివర్సిటీ జర్మనీ వారు నిర్వహించిన కార్యక్రమంలో మానవ హక్కులు,సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నందుకు కుమారి గ్రామ నడికుంట తిమోతి రమణ,గుప్తాల గ్రామానికి చెందిన పాస్టర్ అమృత్ కుమార్ల కి బిషప్ హోదాని ఇచ్చి డాక్టరేట్లను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వారు ఇద్దరినీ వారి సేవలకు దక్కిన ఫలితమని మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

## షీ టీమ్ అవగాహనతో విద్యార్థుల్లో చైతన్యం




**ప్రజాపక్షం / కాగజ్ నగర్:** మహిళల భద్రతపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించేందుకు షీ టీమ్ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని షీ టీమ్ ఇంచార్జ్ ఎఎస్ఐ సునీత తెలిపారు. శుక్రవారం కాగజ్ నగర్ పట్టణంలోని శిశుమందిర్ పాఠశాలలో షీ టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి కాంతిలాల్ పాటిల్, ఎఎస్పి చిత్తరంజన్ పర్యవేక్షణలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎఎస్ఐ సునీత మాట్లాడుతూ, విద్యార్థినులు ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాల్యవివాహాలు, బాల కార్మికత్వం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండాలని, ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మహిళలు, విద్యార్థులు లేదా చిన్న పిల్లలు వేధింపులకు గురవుతున్నట్లు గానీ, ఇతరులపై వేధింపులు జరుగుతున్నట్లు గానీ గమనిస్తే, వెంటనే కాగజ్ నగర్ షీ టీమ్ నెంబర్ 8712670565 లేదా డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ నాగబాబు, పాఠశాల సిబ్బంది, షీ టీమ్ సభ్యులు బి. రమాదేవి, . స్వప్న, బి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు, పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన



**ప్రజాపక్షం/దిలావర్ పూర్:** దిలావర్ పూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలోని వీధుల గుండా అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులకు సీజనల్ వ్యాధుల పట్ల,సురక్షితమైన తాగునీటి వినియోగం పట్ల,అలాగే పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకత పై ఎంపీ ఓ గోవర్ధన్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున డెంగ్యూ,మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని,వాటి నివారణకు తీసకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.నిల్లా ఉన్న నీటిని తొలగించడం,దోమల నివారణకు చర్యలు తీసుకోవడం,వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి విషయాలను ప్రజలకు తెలియజేశారు.అలాగే,తాగునీటిని శుభ్రంగా ఉంచుకోవడం,కాచి చల్లార్చిన నీటిని తాగడం ద్వారా నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం,చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా తగిన విధంగా పారవేయడం వ్ల వ్యాధులు ప్రబలకుండా నివారించవచ్చని ప్రజలకు తెలియజేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఎంపీఓ గోవర్ధన్,దిలావర్‌పూర్ ఈఓ చంద్రశేఖర్,మెడికల్ సూపర్డెంట్ రాజేశ్వర్,అంగన్వాడీ టీచర్స్,ఆశా కార్యకర్తలు,పాల్గొన్నారు.

## మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరిది



**ప్రజాపక్షం/బైంసా:** వనమహోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యువజన,క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బైంసా గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్,అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)ఫైజాన్ అహ్మద్,డి.వై.ఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రకృతి సమతుల్యతను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు.వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు వనరక్షణ అత్యంత అవసరమని,ఈ తరానికే కాకుండా భవిష్యత్ తరాలకూ హరితవాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కల సంరక్షణకు కృషి చేయాలనీ కోరారు.అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ,పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వమే కాదు,ప్రజలందరి బాధ్యతని,మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు.విద్యార్థి దశ నుండే పర్యావరణంపై అవగాహన పెంపొందించాలని,మొక్కల ప్రాముఖ్యతను తెలియజేస్తూ పచ్చదనం,పర్యావరణం పై బాధ్యతను అలవర్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బైంసా మునిసిపల్ కమిషనర్ రాజేష్ కుమార్,అధికారులు,సిబ్బంది.పాఠశాలల విద్యార్థులు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** సబ్ స్టేషన్లలో నెలవారి మరమ్మతుల కొరకు గాను నేడు ఎడపల్లి సబ్ డివిజన్ పరిధిలోని రెంజల్, ఎడపల్లి, బోధన్ మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో రెండు గంటలపాటు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎడీఈ ప్రభాకర్ పేర్కొన్నారు. రెంజల్ సబ్ స్టేషన్‌తో పాటు ఎడపల్లి మండలంలోని మంగల్‌పహాడ్ సబ్ స్టేషన్, బోధన్ మండలంలోని పెగడాపల్లి సబ్ స్టేషన్, ఊట్‌పల్లి సబ్ స్టేషన్ గ్రామాలలో నేటి సాయంత్రం మూడు నుంచి ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు, పరిశ్రమ యజామాన్యాలు సహకరించాలని కోరారు. సాయంత్రం ఐదు తరువాత విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. ప్రతి నెల రెండవ శని వారం విద్యుత్ మరమ్మతుల కోసం విద్యుత్ సరఫరాను రెండు గంటల పాటు నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** నిరుపెదలకు సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్ అన్నారు.శుక్రవారం నాడు ఎర్గట్ల మండల కేంద్రంలో ఎనిమిది మంది లబ్ధిదారులకు రెండు లక్షల పన్నెండువేల ఐదు వందల రూపాయల విలువగల చెక్లును లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి అందజేశారు.వివిధ కారణాలతో ఆసుపత్రులపాలైన కుటుంభాలకు అండగా నియోజకవర్గ ఇంచార్జీ ముత్యాల సునీల్‌రెడ్డి అండగా నిలువడంతోనే ఈ చెక్కులు మంజూరు అయ్యాయని తెలిపారు ఈ సందర్భంగా ముత్యాల సునీల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకలు రాజారెడ్డి,జీవన్, బోర్రన్న,రవి,వెంకన్న ,శ్రీను,ఆశన్న తదితరలు పాల్గోన్నారు.

## తప్పనిసరిగా ట్రేడ్‌లైసెన్స్‌లు కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** పట్టణంలో ప్రతిక్క దుకాణదారుడు తప్పని సరిగా మున్సిపల్ ట్రేడ్‌లైసెన్స్ కలిగి ఉండాలని మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ అన్నారు.శుక్రవారం నాడు పట్టణంలో పలు షాపులను ఆయన తనిఖీ చేశారు లైసెన్స్‌లు లేని వారికి ఆన్‌లైన్‌లో వెంటనే జారీ చేశారు.లేని వారికి మున్సిపల్ చట్టం ప్రకారం జరిమాన విధించడం జరుగుతుందన్నారు.అనంతరం పట్టణంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా బెస్‌మెంట వరకు వచ్చిన వాటికి నేరుగా లక్ష రుపాయల డబ్బులు అకౌంట్‌లో జమ చేయడం జరుగుతందని తెలిపారు.కమీషనర వెంట మున్సిపల్ సిబ్బంది తదితరలు ఉన్నారు.

## నిరుపేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉంది

**ప్రజాపక్షం/బోధన్:** నిరుపేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని సాల్మన్ రాజు అన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ శక్కర్ నగర్ కోశాధికారి, డిస్టిక్ ఛైర్‌పర్సన్ నేత సాల్మన్ రాజు జన్మదినం సందర్భంగా బోధన్ లయన్ కంటి ఆస్పత్రి వద్ద 150మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా జన్మదినం, పెళ్లిరోజు ల సందర్భాల్లో నా మిత్రులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని, ఈ సేవా కార్యక్రమాల వల్ల నిరుపేదల ఆశీర్వాదాలు తీసుకుంటే ఆ భగవంతుడి దీవెనలు పొందినట్లేనన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ శక్కర్ నగర్ ప్రెసిడెంట్ జ్ఞానేశ్వర్, విష్ణు వర్ధన్ రెడ్డి, లయన్స్ క్లబ్ అచ్చన్‌పల్లి మెంబెర్ వెంకటేశ్వర్, మిగతా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




## మెడికల్ కాలేజీ కీర్తి పెంచేందుకు అందరం కలిసి పనిచేద్దాం

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్:** ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా సహకారం అందిస్తానని, మెడికల్ కాలేజీ ప్రతిష్ట పెంచుటకు అందరం కలిసి పని చేద్దామని నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. కృష్ణమోహన్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు నూతనంగా నియమితులై వచ్చిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. కృష్ణమోహన్‌ను ఏఐటియసి తెలంగాణ రాష్ట్ర మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య స్తానిక కార్మికుల సమస్యలను పరిస్థితులను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపల్ సానుకూలంగా స్పందిస్తు ఉద్యోగులు కార్మికుల సమస్యల పరిస్కారానికి తనవంతుగా సహకరిస్తానని కళాశాల అభివృద్ధికి మీ సహకారం ఉండాలని కోరారు. కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ నాయకురాలు కవిత, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి రఘురాం నాయక్, నాయకులు ఇమ్రాన్ అలీ, రాజు, శ్రీదర్, బి. కవిత, వై.స్వప్న, నాగలక్ష్మి , మాధవి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ జనాభా దినోత్సవంపై వైద్య సిబ్బంది ర్యాలీ




**ప్రజాపక్షం/ఎడపల్లి:** రేపటి సంపూర్ణ భవిష్యత్తుకి శుభారంభం కుటుంబ నియంత్రణతోనే సాధ్యమని ఎడపల్లి మండల ఆయుష్ వైద్యాధికారి వెంకటేష్ పేర్కొన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ వైద్యాధికారి వెంకటేష్ మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభా వల్ల ఎదురయ్యే పరిణామాల పట్ల అవగాహన కలిగించే ఉద్దేశ్యంతో జూలై 11వ తేదిన ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి ప్రకటించడం జరిగిందని ప్రతిఏటా ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థలు అధిక జనాభాకు సంబంధించి మానవ అభివృద్ధి విషయాల గురించి ప్రజల్లో అవగాహన కలిగించుటకు నిర్ణయించడం జరిగిందని అన్నారు. మన దేశ జనాభా అదుపు లేకుండా విస్తృతంగా పెరుగుతుందని దీంతో వనరుల కొరతతో పాటు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధుల వ్యాప్తిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సూపర్ వైజర్‌లు దేవేందర్, రాజేశ్వర్, వైద్య సిబ్బంది మోహన్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జనాభా పెరుగుదల లాభాలు,నష్టాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ బహుమతులు అందచేశారు. ప్రథమ స్థానంలో కౌసర్ అనే విద్యార్థి నిలవగా, ద్వితీయ స్థానంలో వైష్ణవిఅనే విద్యార్థి నిలిచింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సురేందర్ మాట్లాడుతూ.. జనాభా పెరుగుదల వల్ల కలిగే ప్రయోజనాలు, ఎదురయ్యే సవాళ్లపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవశ్యకత ఉందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఈ అంశంపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని సూచించారు.



## యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు ఎస్సై శ్రీకాంత్..




**ప్రజాపక్షం/సారంగాపూర్:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ అన్నారు.ఆయన చించోలి ఎక్స్ రోడ్ వద్ద గల ఎంజెపి డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాల పై అవగాహన సదస్సు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ర్యాగింగ్,మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.విజయ్,అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఏఎంకే ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా జాన్సన్ నాయక్ ఆద్వర్యంలో శనివారం మోగా జాబ్ మేళా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఏఎంకే ఫంక్షన్ హాల్ లో మేళా ఏర్పాట్లను శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి బిఆర్ఎస్ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి జాన్సన్ నాయక్ పరిశీలించారు.మోగా జాబ్ మేళాలో సుమారు 60 పైగా కంపెనీలు పాల్గొంటున్నాయని,నియోజకవర్గానికి చెందిన నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మోర్తాడ్‌లో దోమల నివారణ చర్యలు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** దోమల నివారణ చర్యల్లో భాగంగా మోర్తాడ్ మండల కేంద్రంలో దోమల నివారణ చర్యలు చేపట్టినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి సైపోద్దీన్ తెలిపారు. శుక్రవారం గ్రామంలోని ప్రతి వీధిలో గల మురికి కాలువల సమీపంలో మొలిచిన పిచ్చి మొక్కలకు, అలాగే గడ్డి మొక్కులకు, గడ్డి మందు పిచికారి చేయిస్తున్నామని, అలాగే అన్నీ వీధులలోని మురికి కాలువల వెంబడి దోమల మందు పిచికారి చేస్తున్నామని కార్యదర్శి సైపోద్దీన్ అన్నారు. దీంతోపాటు గ్రామంలోని అన్నీ వీధులలో ఫాగింగ్ కూడా చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో ఎక్కడ ఎవరికీ కూడా ఎవరికి ఎటువంటి జబ్బులు రాకుండా చూడడమే మా లక్ష్యం అని అందులో భాగంగానే దోమల కొరకు అన్ని రకాల చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు.

## బిజెపి కార్యకర్తల సన్నాహక సమావేశం

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ మోర్తాడ్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల బిజెపి అధ్యక్షులు తాతగారి శివానంద్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్య ఎజెండా అంశం స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం లక్ష్యంగా పని చేయాలని సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజలె బిజెపిపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు కాబట్టి కచ్చితంగా బిజెపి నాయకులు ప్రతి ఒక్కరూ గెలుపొందడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## బిసిలకు రిజర్వేషన్ పెంపుపై హర్షం

**ప్రజాపక్షం/నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు 42 శాతం బిసి రిజర్వేషన్ పెంపు చేస్తు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపినందుకు జెండా ఎగురవేసి టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. స్థానిక నంది విగ్రహం వద్ద, ఐలమ్మ వద్ద సంబరాలు జరుపుకున్నారు. ఇందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్, సుదర్శన్ రెడ్డి, వినయ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ సేవలపై విద్యార్థులకు తప్పనిసరిగా అవగాహన ఉండాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్స్, కరీంనగర్ కే డి సి సి బ్యాంకుల చైర్మన్ కొండూరి రవీందర్ రావు ఆదేశానుసారం ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ ఇయర్ 2025 సందర్భంగా,పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామ పరిధిలోని కెడిసిసి బ్యాంక్ వారి ఆధ్వర్యంలో అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా



బ్యాంక్ మేనేజర్ శ్రీవిష్ణు భక్తుల ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు బ్యాంక్ సేవల గురించి, డబ్బును ఆదా చేయుట గూర్చి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.కెడిసిసి బ్యాంక్ లో విద్యార్థులకు మైనర్ ఖాతాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అలాగే ఉన్నత చదువుల కోసం ఋణాలు కూడా ఇస్తున్నామని అన్నారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బ్యాంక్ ఖాతా తీసుకోవాలని కోరారు.డబ్బులు వృధా చేయకుండా బ్యాంకు లో డిపాజిట్ చేస్తూ చిన్నప్పటి నుండే డబ్బులను ఆదా చేయడం వలన కలిగే లాభాల గూర్చి వివరించారు. కెడిసిసి బ్యాంకు లో డిపాజిట్ చేస్తే అధిక వడ్డీ కూడా వస్తుందని అలాగే బంగారు ఆభరణాలపై కూడా రుణాలు పొందవచ్చని ఇది మీ కుటుంబ సభ్యులకు వివరించాలని కోరారు.కెడిసిసి బ్యాంక్ లో ఎటువంటి ఋణాలైన సులువుగా పొందవచ్చని అన్నారు.గత 12 సంవత్సరాలుగా కెడిసిసి బ్యాంక్ బ్యాంకింగ్ రంగంలో మొదటిస్థానంలో ఉందని అన్నారు. విద్యార్థులకు ఎటువంటి సేవలు కావాలన్న కెడిసిసి బ్యాంక్ లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓదెలు, డెవలపమెంట్ ఎగ్జిక్యూటివ్,దిలీప్, ఎఫ్ ఎల్ సి మోహన్ రావు, తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వరకు డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో కలిసి ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.అనంతరం అడివి శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద జనాభా నియంత్రణపై డీఎంహెచ్‌వో ఆదేశాల మేరకు వైద్య సిబ్బందితో పాటు గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ..తల్లి, బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భధారణ, బిడ్డకు బిడ్డకు మధ్య అంతరం పాటించాలంటూ అన్నారు.అలాగేకుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రేసీ మని, రమాదేవి, రవళి, అనిల్, జగదీష్, స్రవంతి, సంధ్య, స్వప్న తోపాటు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపి ఆరవింద్‌ను విమర్శించే స్థాయి సంజయ్‌కు లేదు

**ప్రజాపక్షం / మెట్ పల్లి:** ఇక్కడి రైతుల చిరకాల వాంఛ అయిన పసుపు బోర్డును ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి ఆరివింద్ ను విమర్శించే స్థాయి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు అన్నారు. ఇటివల నిజామాబాద్ ఎంపీ ధర్మపురి ఆరవింద్ పై కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చేసిన వ్యాఖ్యల పట్ల శక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన విడదల చేశారు. కోన్ని సంవత్సరాలు చెరుకు రైతులకు లాభదాయకంగా ఉన్న నిజాం దక్కన్ ఘగర్ లిమిడెడ్ ను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్మం కారణంగా 2015 లో లే ఆఫ్ ప్రకటించిందన్నారు. సక్రమంగా నుడుస్తున్న నిజాం కర్మాకారాన్ని మూసివేయగా సుమారు 15వేల ఎకరాల్లో పంటను చెరుకు రైతులు సష్టపోయి ఉపాధి లేక వారితో పాటు, వారి పిల్లల సైతం ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పసుపు బోర్డ్ ఏర్పాటుతో ఇక్కడే రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుంది , రైతులకు వేలు కలగడం ఇష్టం లేకనే బీఆర్ఎస్ నేతలు ఆర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి విమర్మలు మానుకొని అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సహకరించాలని వారు కోరారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** తమతో కలిసి చదువుకున్న తోటి స్నేహితుడు కూన సాయి బాబా అనారోగ్యానికి గురైతే చలించిపోయిన చిన్ననాటి మిత్రులంతా కలిసి వైద్య ఖర్చుల కోసం జమ చేసిన రూ. 1,08,500 లను హైదరాబాదులోని హాస్పిటల్‌లో ఉన్న అతని బార్య కూన రజితకు శుక్రవారం అందజేశారు. ఈ సంధర్భంగా బూడిద సదాశివ, అందె చిన్న స్వామిలు



మాట్లాడుతూ చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన కూనసాయిబాబాకు ఇటీవల బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ అయి తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని యశోధ ఆసుపత్రిలో చేరారు. డాక్టర్లు తక్షణమే ఆపరేషన్ చేయాలని, అందుకు లక్షల్లో ఖర్చు అవుతుందని చెప్పడంతో సాయిబాబాను ఎలాగైనా బ్రతికించుకోవాలనే కాంక్షతో అప్పులు తెచ్చి ఆపరేషన్ చేయించారు. ఇప్పటికే దాదాపు రూ.20 లక్షలు ఖర్చయ్యాయని సాయి బాబా అన్న కూన సంపత్, బార్య రజిత తెలిపారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన సాయిబాబాకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో బ్రతుకుదెరువు కోసం కరీంనగర్ వెళ్లి ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేసుకుంటూ తన బార్యను ఇద్దరు పిల్లలతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని, తన బార్య కుట్టుమిషన్ కుడుతూ బ్రతుకుతున్నారని వారు తెలిపారు. 1997–1998లో పదవ తరగతి చదువకున్న క్లాస్మెంట్స్ సాయిబాబా అనారోగ్య పరిస్థితి తెలుసుకుని వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు అందరూ కలిసి లక్ష ఎనిమిది వేల ఐదు వందల రూపాయలు ఆర్థిక సహాయాన్ని సాయిబాబా బార్య రజితకు అందజేసారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో మేకల కుమార్, వొద్దిరాల విజయ్ కుమార్, పులి శ్రీనివాస్, అంతగిరి సాయిలు, సుతారి శ్రీనివాస్, బూడిద బాలు ఉన్నారు.




## తీరనున్న వాహనదారుల కష్టాలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు నుండి మంథని (గంగాపురి) వరకు వెళ్లేందుకు వాహనదారులు పడుతున్న ఇబ్బందులు త్వరలోనే తొలగనున్నాయి. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో 60 కోట్ల రూపాయల ప్లాన్ నిధులతో ఏర్పాటు చేయనున్న రోడ్డు నిర్మాణ పనులు అతిత్వరలోనే ప్రారంభం కానున్నాయి. మంత్రి శ్రీధర్ బాబు ఏప్రిల్ నెల 14వ తేదీన గంగపురి నుండి ఓడేడు వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 19 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించిన మెటీరియల్‌శుక్రవారం రోడ్డు కాంట్రాక్టర్ పిడిఆర్ వారిఆధ్వర్యంలో రోడ్డు పనులకు సంబంధించిన కంకర ధర్యాపూర్ గ్రామ శివారులో నిలువలు చేస్తూ ఉండడంతో పనులు కూడా అతి త్వరలో ప్రారం భం అవుతాయంటూ వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సుమారుగా రెండు సంవత్సరాలకు పైగా గుంతలతో ఉన్న రోడ్లతోపాటుబురద రోడ్లతో ఇబ్బంది పడుతున్న వాహనదారుల కష్టాలు త్వరలోనే నెరవేరునున్నాయి.

# పేదలకు అండగా నిలిచిన మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రజాపక్షం/ముత్తారం/రామగిరి :** తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం సుందిళ్ళ గ్రామానికి చెందిన బోయిరీ మహేష్ కి రూ 2,50,000 ఎల్ఒసి మంజూరు చేసి ఇప్పించారు.శుక్రవారం మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలంలోని సుందిల్లా గ్రామానికి చెందిన బోయిరీ మహేష్ కి అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన (2,50,000 ఎల్ఒసి) నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2లక్షల 50వేల ఎల్ వో సి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే



క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. 2లక్షల 50వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ప్రజాపక్షం/ముత్తారం :** విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ సంతోష్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోనిఖమ్మంపల్లి 33/11 కేవీ ఉప కేంద్రాల మరమ్మతు కారణంగా నేడు శనివారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల 30 నిమిషాల వరకు అలాగే 12 గంటల నుండి 1 గంట వరకు చెట్ల కొమ్మలు తొలగించడం జరుగుతుందని అడవి శ్రీరాంపూర్ సబ్ స్టేషన్ లో కూడా విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని ట్రాన్స్కో ఏఈ సంతోష్ రెడ్డి కోరారు.

## ప్రమోషన్లు ఇప్పించండి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి ఏరియా హాస్పిటల్ లో పని చేస్తున్న వార్డు అసిస్టెంట్ లకు గ్రేడ్ ఈ ప్రమోషన్ లు ఇవ్వాలని కోరుతూ గురువారం గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ కు వచ్చిన సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ను వార్డు అసిస్టెంట్ లు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. తమకు కోల్ ఇండియాలో ఇచ్చిన విధంగా గ్రేడ్ ఈ ప్రమోషన్ లు ఇవ్వాలని వార్డు అసిస్టెంట్ లు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ముఖ్య వైద్యాధికారి తగు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో వార్డు అసిస్టెంట్ లు సంతోష్,అనిల్ భాస్కర్, అఫ్సర్ పాషా,విద్యా సాగర్, గోపిక్రిష్ణ, పోచంపల్లి శ్రీనివాస్, కుమారస్వామి, శ్రీకాంత్ ,అఖిల్, రామలక్ష్మి తదితరులు ఉన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో 'పేపర్ బ్యాగ్ డే'

**ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్ :** పెద్దపల్లి పట్టణం లోని గాయత్రి విద్యానికేతన్ లో పర్యావరణ పరిరక్షణకు మన బాధ్యతను గుర్తు చేస్తూ జులై 12 వ తేదీన నిర్వహించే ప్రపంచ పేపర్ బ్యాగ్ డే ను పురస్కరించుకొని శుక్రవారం రోజున పేపర్ బ్యాగ్ డే ఘనంగా నిర్వహించారు .ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన పెంపొందించి, పర్యావరణ హితమైన కాగితపు సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తమ సృజనాత్మకతను చూపిస్తూ స్వయంగా కాగితపు సంచులు తయారుచేయడమే కాకుండా, పోస్టర్ ప్రదర్శనలు, నినాదాలు,నాటక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా పర్యావరణంపై వారి ఆలోచనను స్పష్టంగా వ్యక్తీకరించారు.ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, "పర్యావరణాన్ని కాపాడటం మన అందరి బాధ్యత. ప్లాస్టిక్‌కు బదులుగా పేపర్ బ్యాగ్‌లను ఉపయోగించడమే మొదటి అడుగు అన్నారు. పర్యావరణ హితమైన పేపర్ బ్యాగుల తయారీలో విద్యార్థులు చూపిన సృజనాత్మకతను అభినందించారు. కార్యక్రమం చివరిలో విద్యార్థులు తాము స్వయంగా తయారు చేసిన పేపర్ బ్యాగ్‌లను ఉపాధ్యాయుల్లు, విద్యార్థులు మరియు సందర్శకుల ముందు ప్రదర్శించ్చారు. ప్లాస్టిక్ వాడకం మానేయండి – భూమిని పరిరక్షించండి! అనే నినాదంతో పూర్తయిన ఈ కార్యక్రమం లో కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహం

### డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ జిల్లా ప్రత్యేక అధికారి టి.శేఖర్



ప్రజాపక్షం/ముత్తారం : ఉద్యాన శాఖ పెద్దపల్లి జిల్లాలో ఉద్యాన పంటలు,ఆయిల్ పామ్ పంటను సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ నుండి జిల్లా ప్రత్యేక అధికారి టీ.శేఖర్ డిడిహెచ్ అన్నారు.పెద్దపల్లి జిల్లాలో రెండవ రోజు పర్యటన లో భాగంగా మంథని నియోజకవర్గంలోని కమాన్ పూర్, ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ ,ముత్తారం, ఓడేడు గ్రామాలలో ఉద్యాన పంటలైన టమాట, వంకాయ, బెండ, తీగజాతి కూరగాయలైన సొరకాయ, బీరకాయ,ఆయిల్ పామ్ పంటలను క్షేత్ర పరిశీలన చేయడం జరిగింది. భాగంగా ఆయిల్ పామ్ పంటను రైతులు పెద్ద ఎత్తున సాగు చేయాలని ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని వివరించడం జరిగింది. అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని మూడు సంవత్సరాల కిందట నాటిన కళ్యాణపు రాయమల్లు, నంసాని సమ్మయ్య ఆయిల్ పామ్ తోటలు గెలలు కోతకి రావడం జరిగింది.తోటలను పరిశీలించారు. కమాన్ పూర్ మండలంలోని గుర్రాల రాజయ్య,గరిగంటి రాజేష్,పెండ్యాల ఓదెలు ,రవి ఆయిల్ పామ్ పంటలో అంతర పంటగా కూరగాయల పంటలను శాశ్వత పందిర్ల నిర్మాణం పై సాగు చేసే ఉద్యాన పంటలను కూడా పరిశీలించడం జరిగింది. జిల్లా ఉద్యాన మరి పట్టు పరిశ్రమ శాఖ అధికారి సి. జగన్మోహన్ రెడ్డి మాట్లాడారు. ఉద్యాన అధికారులు ఏ. జ్యోతి , ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అజయ్, అనిల్, రైతులు రాజేశ్వరరావు, సమ్మయ్య ,దేవేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా జనాభా దినోత్సవ వేడుకలు

ప్రజా పక్షం/ వేములవాడ: నెహ్రూ యువజన సంఘానికి అనుబంధంగా ఉన్న యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో ప్రపంచ జనాభా దినోత్సవం (వరల్డ్ పాపులేషన్ డే) వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలేజీ ఇన్‌చార్జ్ శంకర్,తాళ్లపల్లి నాగరాజు హాజరయ్యి మాట్లాడారు. యువ చైతన్య యూత్ అధ్యక్షుడు కుమ్మరి రాము నేతృత్వంలో సభ్యులు కంసాని రాకేష్,మణికంఠ రాజు, శ్రీనివాస్, వంశీ, విజయ్, మోహన్ తదితరులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల మధ్య కాంపిటీషన్ ఎగ్జామ్ నిర్వహించగా, విజేతలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథి తాళ్లపల్లి నాగరాజు చేతుల మీదుగా గెలిచిన విద్యార్థులకు మెమెంటోలు అందించారు. కార్యక్రమానికి సహకరించిన కాలేజీ ప్రిన్సిపల్ కు యువ చైతన్య యూత్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లె కు చెందిన పిల్లి అజయ్ కుమార్ ఇటీవలే మరణించారు. వారి కుటుంబాన్ని శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. పుట్ట మధూకర్ వెంట కమాన్‌పూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ద్వారా రైతులకు మేలు



ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 పురస్కరించుకొని కేడీసీసి బ్యాంక్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో కల్లెడ గ్రామంలోని జెడ్.పి.హెచ్.ఎస్ కల్లెడ పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. బ్యాంక్ సేవలు పొదుపు ఖాతాలు సైబర్ సెక్యూరిటీ మరియు ఆర్థిక విధానాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా పీఏసీఎస్ కల్లెడ చైర్మెన్ అన్నమనేని సందీప్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చెయడం జరిగింది. అలాగే కేడీసిసి బ్యాంక్ చైర్మెన్ కొండూరి రవిందర్ రావు జన్మదినం సందర్భంగా పీఏసీఎస్ కల్లెడ చైర్మెన్ అన్నమనేని సందీప్ రావు తన ఒక నెల వేతనం పాఠశాల అభివృద్ధికి కోసం అందజేశారు.

సహకార సంఘాల ద్వారా రైతులకు మేలు చేకూరుతుందని సందీప్ రావు అన్నారు. విద్యార్థులకు స్టేషనరీ, తన నెల జీతం కల్లెడ పాఠశాలకు అందజేసిన సందీప్ రావు ను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కల్లెడ గ్రామస్తులు పలువురు అభినందించారు.

## బిసి రిజర్వేషన్ బిల్లు క్యాబినెట్ ఆమోదం పొందడం చరిత్రాత్మకం

### హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్

ప్రజాపక్షం/ఇల్లందకుంట: తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో బిసి బిల్లుకు 42 శాతం మద్దతుగా తీర్మాణం చేయడం పట్ల హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో బాణసంచాల కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం బిసిలకు 42శాతంఅమలుచేస్తుందని,వారిఅభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. అందుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, బిసి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి వర్గానికి, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు సన్మానం

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును సుల్తానాబాద్ మండలంలోని కదంబపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోస్కుల సదయ్య సత్కరించారు.శుక్రవారం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావుకు స్వాగతం పలికి శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో సదయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిసి నాయకుల సంబరాలు

ప్రజాపక్షం/గోదావరిఖని: రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రానున్న ఎన్నికలతోపాటు విద్యా, ఉపాధి రంగాల్లో బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం ప్రకటించిన డిక్లరేషన్‌ను స్వాగతిస్తూ గోదావరిఖనిలో బి.సి. నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ల చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. నగర చైర్మన్ గట్ల రమేష్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబురాలు నిర్వహించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, నాయకులు కాల్వ లింగస్వామి, మహంకాళిస్వామి,తిప్పారపుశ్రీనివాస్, ఎండి. ముస్తాఫా, పాతిపెల్లి ఎల్లయ్య, దీటి బాలరాజు, బి.రాజేష్, కె.వేణు,నజీమొద్దీన్,ఎన్.ఓదేలు, కె.శంకర్, సింహాచలం, డి.సతీష్, జి.శ్రీనివాస్, ఇ.ఓదేలు, గౌస్, సన్ని,కె.సతీష్,డి.కిరణ్,దేవిడ్,ఎం.కిరణ్‌లున్నారు.

# పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ప్రజాపక్షం/గోదావరిఖని : రామగుండం నగరపాలక పరిధిలో పారిశుధ్యం నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి డివిజన్‌లో వారానికి రెండుసార్లు ఫాగింగ్ చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్, నగరపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీతో కలిసి నగరంలోని పలు డివిజన్లలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. శివాజీనగర్, మార్కెట్ ఏరియా, కళ్యాణ్‌నగర్‌లలో విద్యుత్తు లైన్ పనులు, ఊర్వశి టాకీస్, సిరి ఫంక్షన్‌హాల్ సమీపంలోని అడ్డగుంటపల్లిలో మురుగు కాలువల పూడికతీత పనులు, మార్కండేయ కాలనీ, శాలపల్లిల్లో చేపట్టిన్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు కృషి చేయాలన్నారు. మురుగు కాలువల పూడికతీత పనులను నిరంతరం చేపట్టాలన్నారు. వానకాలంలో ఎక్కడ నీరు నిలిచి ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన ఫాగింగ్ యంత్రాలను అదనంగా కొనుగోలు చేయాలన్నారు. దోమల నివారణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శివాజీనగర్, మార్కెట్ ఏరియా, ఊర్వశి టాకీస్, కళ్యాణ్‌నగర్‌ల వద్ద చేపడుతున్న పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. మార్కండేయకాలనీ వద్ద ఎక్కడ ఇసుక గుంతలు లేకుండా చూడాలని, శాలపల్లి వద్ద రూ.2 కోట్లతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. బయట ఎక్కడ వ్యాపారాలు అమ్మకుండా మార్కెట్‌లో మాత్రమే అమ్మేలా చూడాలన్నారు. నగరపాలక కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం గోదావరిఖని మార్కండేయకాలనీలోని మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహాన్ని పరిశీలించి వసతి గృహంలో ఉన్న వసతుల ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థులకు ఆధునిక బోధన, నాణ్యమైన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నగరపాలక డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్.ఈ. శివానంద్, ఈ.ఈ. రామన్, పలువురు అధికారులు ఉన్నారు.

## నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత

ప్రజాపక్షం/సుల్తానాబాద్: ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా విద్యాధికారిని డి మాధవి అన్నారు.సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో జరుగుతున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల ఫండమెంటల్ లిటరసీ న్యూమరసి శిక్షణ కార్యక్రమాన్నిపెద్దపల్లి జిల్లా విద్యాధికారి డి. మాధవి సందర్శించారు.ఉపాధ్యాయులనుఉద్దేశించి మాట్లాడారు.తెలుగు, ఆంగ్లంలో చదవడం రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు నేర్పించాలని సూచనలు చేశారు. నస్ 2024 సర్వే రిపోర్ట్ ఫలితాలలో పెద్దపల్లి జిల్లా అత్యుత్తమ స్థాయిలో నిలిచిందని, మూడవ తరగతి ఫలితాలలో ద్వితీయ స్థానమును, ఆరవ తరగతి ఫలితాల లో ప్రథమ స్థానంలో, తొమ్మిదవ తరగతిలో తృతీయ స్థానమును సాధించినందుకు ఉపాధ్యాయులందరికి అభినందనలను తెలిపారు. మండల విద్యాధికారి ఏ రాజయ్య, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు టి దివాకర్,ఎస్‌రత్నాకర్‌రెడ్డి,వి. కవిత పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన 50 మందికి జైలుశిక్ష, జరిమానాలు

ప్రజా పక్షం/ వేములవాడ టౌన్: వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా ఒక్కరికి 10,000/ రూపాయల జరిమాన,20 రోజుల జైలు శిక్ష, ఇద్దరికి 3000 రూపాయల జరిమాన 10 రోజుల జైలు శిక్ష,ముగ్గురికి 3000 రూపాయల జరిమాన, 07 రోజుల జైలు శిక్ష,20 మందికి 5000 రూపాయల జరిమాన,రెండు రోజుల జైలు శిక్ష, 13 మందికి 3000 రూపాయల జరిమాన, రెండు రోజుల జైలు శిక్ష,ఆరుగురికి 3000 రూపాయల జరిమాన, ఐదు రోజుల జైలు శిక్ష,నాలుగురికి 5000 రూపాయల జరిమాన, రెండు రోజుల జైలు, ఒక్కరికి 3 రోజుల జైలు శిక్ష, 19మందికి 3000 రూపాయల జరిమాన, 05 గురికి 5000 రూపాయల జరిమానా విధిస్తు మేజిస్ట్రేట్ ప్రవీణ్ గారు తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందు బాబులకు వేములవాడ ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో మందు బాబులకు ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రులు, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.

## ఆర్ట్స్‌సైన్స్ కళాశాల 60 సంవత్సరాల వేడుకకు సన్నాహం

ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ : ఎస్.కే.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల జగిత్యాలలో కళాశాల 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఎమ్మెల్సీ ఎల్.రమణ, జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ సందర్శించారు. వారు మాట్లాడుతూ కళాశాల ఆవిర్భవించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ త్వరలో సమావేశమై 60 వసంతాల ఉత్సవాలను కళాశాలలో నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కళాశాల అభివృద్ధికి ఒక్కొక్కరు లక్ష రూపాయల చొప్పున విరాళాలను ప్రకటించారు. కళాశాల పూర్వ విద్యార్థులు కూడా 60వసంతాల సందర్భంగా కళాశాల అభివృద్ధికి తమ వంతుగా విరాళాలు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.త్వరలో నిర్వహించబోయే ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలవాలని తెలిపారు. కళాశాలలో అడ్మిషన్లు పెంపొందించుటకై కావాల్సిన కార్యాచరణ తెలిపారు. కళాశాల ఆవరణలో హాస్టల్ వసతి, ఆడిటోరియం భవన నిర్మాణం, నూతన పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు, అధ్యాపక పోస్టుల భర్తీ కొరకై త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించి అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ ఏ.అశోక్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్న వసతులు, కోర్సులు, అడ్మిషన్ల కొరకై తీసుకుంటున్న చర్యలను వారికి నివేదిక సమర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు శ్రీనివాస్, రాజు, సాయి మధుకర్, గోవర్ధన్, సురేందర్, శ్రీనివాస్, విద్యార్థులు, ఎన్.సి.సి క్యాడెట్స్ ఉన్నారు.

# సూక్ష్మ పోషకాల లేమి వల్ల బాలికల్లో తరచుగా ఆరోగ్య సమస్యలు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** బాలికల ఆరోగ్యానికి సంబంధించి పెద్ద సమస్య రక్తహీనతకు దారితీసే పోషకాహార లోపం అని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లోని బాలికల ఉన్నత పాఠశాలలో ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో అనీమియాముక్త్‌భారత్ కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూక్ష్మ పోషకాల లేమి వల్ల ప్రపంచవ్యాప్తంగా పందొమ్మిదేళ్ల లోపు బాలి కలు దాదాపు అయిదుకోట్ల మంది తక్కువ బరువుతో ఉన్నారని మరో పదికోట్ల మంది రక్తహీనతతో బాధపడుతున్నారని తెలిపారు. మనదేశంలో 56 శాతం అమ్మాయిలు పోషకాహార లోపం కారణంగా తలెత్తే రక్తహీనత బాధితులు పిల్లలు ఇలా దీర్ఘకాలం అనారోగ్యంతో బాధపడడం వల్ల వారి విద్య, ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లుతున్నయని ఆవేదన వ్యక్తపరిచారు. ఈపరిస్థితి లింగ సమానత్వానికి ప్రధాన ఆటంకంగా మారుతోంది. ఈ సమస్యల్ని అధిగమిస్తే లక్షలాది బాలికల ప్రాణాలు నిలవడమే కాదు, ఉత్పాదకత 17 శాతం పెరుగుతుందని తెలిపారు. అనంతరం స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ స్వరూప విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించి 36 మంది విద్యార్థినిలకు మందులను ఉచితంగా అందజేశారు. అదేవిధంగా విద్యార్థులకు శానిటరీ ప్యాట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.అనిత, వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు కోసం దరఖాస్తు

**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధిః** టొలసా మెక్సికో (అమెరికా) యూనివర్సిటీ నుండి 2025 సంవత్సరంకుగాను అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డును అందిస్తున్నామని ఈ సందర్భంగా తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు టొలాసా యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. అర్హత ఆసక్తి ఉన్న వారు జూలై 30వ తేది లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన వారికి ఆగస్టు 17న మహారాష్ట్రలోని షోలాపూర్ యూనివర్సిటీ అధికారుల చేత అవార్డు ప్రధానం చేస్తారని శంకర్ వివరించారు. దరఖాస్తులు 9491322556 వాట్సాప్ నెంబర్‌కు పంపించాలని ఆయన సూచించారు.

## ఎఎన్‌ఎం శిరీషకు ఉత్తమ స్పీచ్ అవార్డు



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ః** జగిత్యాల పట్టణ మోతె వాడ హెల్త్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం మాదేశి శిరీషకు ఉత్తమ స్పీచ్ అవార్డు అందుకున్నారు. అలాగే ఉత్తమ నర్సింగ్ ఆఫీసర్‌గా ఆయిల్నేని సృజన్అవార్డు, ఉత్తమ సూపర్‌వైజర్ కుద్దుస్, ఉత్తమ ఏఎన్ఎం సరిత, ఉత్తమ ఆశ కార్యకర్త జల తదితరులు అవార్డులు ప్రశంషా పత్రాలను జిల్లా అధికారుల నుండి అందుకున్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డాక్టర్లు, వైద్య సిబ్బంది మోతె వాడ అర్బన్ హెల్త్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సృజన్ శిరీషతో పాటు ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డులను అందజేశారు.

## నేడు చిన్నాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధిః** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని చిన్నాపూర్‌లో శనివారం ఉచిత మల్టీ మెగా వైద్య శిభిరం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు ప్రముఖ గాయకులు ఎస్వీ మల్లిక్‌తేజ తెలిపారు. వాస్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలోఎంవీ మ్యూజిక్ సారథ్యంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి సౌజన్యంతో చిన్నాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో వైద్యులు పరీక్షలు చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఐపిఎస్ పాఠశాలలో ఘనంగా ఆషాఢ మాస సంబరాలు




**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకోని గోరింటాకు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా చేతులకు గోరింటాకు పెట్టుకుని విద్యార్థినిలు, ఉపాధ్యాయురాళ్లు సందడి చేశారు. ఈ మేరకు ఆషాఢ మాసంలో గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు ఉపాధ్యాయురాళ్లు వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ ఆషాఢ మాసంలో ప్రతీ ఏటా ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గోరింటాకును చేతులకు, కాళ్లకు పెట్టుకుంటారని. ఇది ఒక సాంస్కృతిక, ఆరోగ్య పరమైన ఆచారమని అన్నారు.

## వాసవిమాత ఆలయంలో శుక్రవారం వేడుకలు



**ప్రజా పక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం ఆషాడమాసం ను పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం మహిళలు గోరింటాకు సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. మొదట అమ్మవారి విగ్రహానికి గోరింటాకుతో అలంకరణ చేశారు, పూజలు చేసిన తర్వాత మహిళలు గోరింటాకు పెట్టుకున్నారు, ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు బాదం వాణి,అయితూ మానసలు మాట్లాడుతూ గోరింటాకు పెట్టుకోవడం మన సాంప్రదాయమని , గోరింటాకు లోని ఔషధ గుణాలతో ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని అన్నారు, భవిష్యత్ తరాలకు గోరింటాకు ఉపయోగం గురించి అవగాహన కల్పించాలని ఉద్దేశంతో వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. గోరింటాకు పెట్టుకోవడం వలన వ్యాధులు రాకుండా కాపాడుతుందన్నారు, అంతేకాకుండా శరీరం లోని వేడిని తగ్గిస్తుంది అన్నారు.శాకాంబరి అలంకరణలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వాసవి మాత దేవాలయంలో శుక్రవారం గోరింటాకు వేడుకలను పురస్కరించుకొని ఆర్యవైశ్య మహిళలందరూ మొదటగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని పలు రకాల కూరగాయలతో అలంకరించారు, భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు, శాకాంబరి అలంకరణలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వద్ద మహిళలు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి దీవెనలు పొందారు.పూజారి పారువెల్ల సంతోష్ శర్మ మాధవి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు, సంతోష్ శర్మ సతీమణి మాధవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చకిలం మారుతి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, కోశాధికారి కొమురవెల్లి (కేబి) శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం ముఖ్య సలహాదారులు పల్లకిషన్ , వైస్ ప్రెసిడెంట్ కొమురవెల్లి శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్ , జై శెట్టి రాము, రామిడి రవీందర్ , పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## పెద్దచెరువు, కల్వల ప్రాజెక్టును పునరుద్ధరించాలి




**ప్రజాపక్షం/శంకరపట్నంః** కేశవపట్నం పెద్ద చెరువు గండిపడిన మత్తడి ప్రాంతాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గీట్ల ముకుందరెడ్డి, శంకరపట్నం మండల కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డిలతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కేశవపట్నం పెద్ద చెరువు మత్తడి గతేడాది భారీ వర్షాలకు గండిపడితే మరమ్మత్తులు చేశారని, కొద్ది రోజులకే మళ్లీ గండి పడిందన్నారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో శాశ్వత మరమ్మత్తులు చేయాలని అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో 109 చెరువులు, కుంటలు ఉన్నాయని, వీటి కింద సుమారు 6 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. పెద్ద చెరువుకే మరమ్మత్తులు కరువయ్యాయన్నారు. మండలంలోని కల్వల ప్రాజెక్టు మరో నాలుగు వేల ఎకరాలకు సాగునీరు అందిస్తుందని, గత మూడేళ్లలో మూడు సార్లు గండిపడిందని, తాత్కాలిక మరమ్మత్తులు చేయడంతో గండిపడుతోందన్నారు. అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకుని రెండు రిజర్వాయర్, చెరువు పనులు పూర్తి చేయాలని కోరారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎస్‌డి బాబా, చక్రపాణి, పిట్టల తిరుపతి, కె.వెంకటేశ బుచ్చయ్య తదితరులున్నారు.

## విన్నర్స్ పాఠశాలలో బోనాలు



**ప్రజాపక్షం/రామడుగుః** ఆషాడమాసం సంధర్బంగా మండల కేంద్రంలోని విన్నర్స్ పాఠశాలలో శుక్రవారం తెలంగాణ బోనాల పండుగ, గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా రామడుగు మాజీ సర్పంచ్ పంజాల ప్రమీల జగన్మోహన్ గౌడ్ మాట్లాడారు. పాఠశాల కరెస్పాండెంట్ పంజాల జగన్మోహన్ గౌడ్, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.



**ఎల్లారెడ్డిపేట :** ఆషాడమాసం పురస్కరించుకుని మండలంలోని పద్మశాలి సేవ సంఘం అద్వర్యంలో శుక్రవారం మహాలక్ష్మి ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామదేవతలైన దుర్గమ్మ,ఎల్లమ్మ,పోచమ్మ అమ్మవార్లకు ఓడిబియ్యం పోసుకుని మొక్కులను చెల్లించుకున్నారు,పాడిపంటలు,పిల్ల పాపలతో చల్లగా ఉండాలనికోరుకున్నారు.కార్యక్రమం లో పద్మశాలి సంఘం నాయకులు,మహిళలు వెంట ఉన్నారు.

### మోరపల్లి గ్రామంలో ..

**జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని మోరపల్లి



గ్రామంలో మహా లక్ష్మ అమ్మవారి తీర్థలను శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. అమ్మవారి తీర్థలలో భాగంగా మోరపల్లి గ్రామస్తులు అందరు పాల్గొని మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విజయవంతం చేశారు. మహాలక్ష్మి అమ్మవారి ప్రహరీ గోడ నిర్మాణానికి దాతలుగా ముందుకు వచ్చి దాదాపు 2 లక్షల 50 వేల రూపాయలతో గోడ నిర్మాణం చేపట్టినందుకు పునుగోటి దయాకర్ రావు రమాదేవి దాంపతులకు విశ్వ బ్రాహ్మణ సంఘం తరపున ఆ సంఘ సభ్యులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల సహకార సంఘ అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, విశ్వ బ్రాహ్మణ సంఘ సభ్యులు ప్రకాష్, శేఖర్, రమణ, లింగమూర్తి మరియు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ చైర్మన్ల ఎంపికలో 42 శాతం బిసిలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## ఎంపిటిసిల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడిల కుమార్‌గౌడ్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్దత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎంపిటిసిల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడిల కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కరీంనగర్ పట్టణంలోని టవర్‌సర్కిల్‌లో బిసిపిఎఫ్, బిసి ప్రజా ప్రతినిధుల ఫోరం ఆద్వర్యంలో గోడ పత్రిక విడుదల కార్యక్రమంలో నాయకులు మాట్లాడారు. ఎన్నికలకు ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బిసిలకు రిజర్వేషన్ చట్టబద్దత కల్పిస్తామని నమ్మబలికి బిసిల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీపరంగా చేస్తామని చెప్పడం బిసిలను మోసం చేయడమేనన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్దత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బిసి సామాజికవర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని, 33 శాతం రిజర్వేషన్లలో బిసి మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఇచ్చిన మాట తప్పి ఎన్నికలను జీవోల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. స్టేట్ కార్పోరేషన్ చైర్మన్లలోనూ 42 శాతం బిసిలకు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీలకతీతంగా రాష్ట్రంలోని బిసి సామాజిక ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి ఈ నెల 15న ఇందిరాపార్క్ వద్ద 10 వేల మందిత మహాధర్నా నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుంచి పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే మరో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడీల కుమార్, ప్రణీల్ చందర్, సుర్వి యాదయ్య, దేవి రవీందర్, సుప్ప ప్రకాష్, , తమ్మన్నగారి సంగన్న, సిద్దగోని శ్రీనివాస్, వల్లూరి వీరేష్, నవీన్, సాగర్, రాజేష్, మేకల కనకయ్య తదితరులున్నారు.

## నరేంద్ర విద్యాలయంలో బోనాలు



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధరమండలం లక్ష్మి దేవిపల్లి గ్రామం నరేంద్ర విద్యాలయంలో విధ్యార్థులు శుక్రవారం బోనాల పండుగ ఘనంగా జరుపుకున్నారు. గ్రామ దేవత పోచమ్మతల్లికి బోనం సమర్పించారు. పోతరాజుల వేషధారణలో నృత్యం చేశారు. బోనాల విశిష్టతను పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం విధ్యార్థులకు వివరించారు. విధ్యార్థులు ఉత్సాహంగా బోనాల పాటలతో నృత్యం చేశారు. విధ్యార్థుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల కరెస్పాండెంట్ జి.గోపాల్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ బృందం పర్యటన

**ప్రజాపక్షం/జమ్మికుంట:** మండలంలోని బిజిగిరి షరీఫ్, వావిలాల గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీ ణ్ 2025 బృందం పర్యటించింది. ఈ సంధర్బంగా గ్రామాల్లో ఉన్న పారిశుధ్య, తాగునీటి వసతులను పరిశీలించింది. గ్రామాలో తడి, పొడి చెత్త సేకరణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణంపై సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడివో బదావత్ వెంకటేశ్వర్లు, కేంద్ర బృందం సభ్యులు దుర్శేటి మంజుల, పూసాల రజిత, ఎస్‌బిఎం కో ఆర్డినేటర్లు వేణు, రమేష్, ప్రత్యేకాధికారులు రమ, ఎన్.శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు గుర్రం రాము, ఇంగ్లె రాజు,ఆరోగ్యశాఖ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు,అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

## క్రీడాకోచులకు సన్మానం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ కళాశాలమైదానంలో గురు పౌర్ణమి సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ క్రీడా కోచులను, గురువులను సత్కరించారు. మిట్టపల్లి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతిలో గురు పౌర్ణమి నాడు గురువులను వివిధ వృత్తుల పెద్దలను గౌరవించడంసత్కరించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గురువులు ఎందరినో జాతీయస్థాయి క్రీడాకారులుగా తయారుచేసిన ముస్త్యాల రవీందర్, గెల్లు మధుకర్ యాదవ్, బైరగోని రవీందర్, దాసరి ప్రసాద్‌లను ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో క్రీడాకారులు సుల్తానాబాద్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ కందునూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి



**ప్రజాపక్షం/జమ్మికుంట:** మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగిఉండాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సంఘ సభ్యులకు సూచించారు. శుక్రవారం 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఆర్‌పిలు, సంఘ సభ్యులతో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే అనే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలన్నారు. టైర్ల మద్యలో కొబ్బరి బొండాలలో కూలర్లలో నీరు నిల్వ ఉన్న చోట నీరును తొలగించి శుభ్రపరచాలని ఆయన అన్నారు. అటువంటి ప్రదేశాల్లో దోమలు వృద్ధి చెందిన డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉందన్నారు. ఈ విషయమైన ఆర్పీలు విధిగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం రైల్వేస్టేషన్ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్‌మహేష్, సదానందం, సిఎల్‌ఆర్‌పి మంజుల, శానిటరీ జవాన్లు, ఆర్పిలు పాల్గొన్నారు.

## గల్ఫ్ బాధిత కుటుంబానికి పరిహారం అందజేత



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** గల్ఫ్ బాధిత కుటుంబానికి పరిహార చెక్కును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. ఇల్లంతకుంట మండలం నర్సక్క పేటకు చెందిన ముత్యం వెంకటేశం కుటుంబానికి మంజూరైన పరిహార చెక్కును కలెక్టర్ శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేశారు.ఇల్లంతకుంట మండలం నర్సక్క పేటకు చెందిన ముత్యం వెంకటేశం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన సౌదికి వెళ్లాడు. అనారోగ్య కారణాలతో మరణించాడు. వెంకటేశం పని చేసిన కంపెనీ నుంచి పరిహారం రూ. 10, 81,121 చెక్కు వచ్చింది. ఈ సందర్భంగా వెంకటేశం బార్య ముత్యం పద్మకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చెక్కు అందజేశారు.

## ఎస్‌జిటి టీచర్లకు పిఎస్ హెచ్‌ఎం ప్రమోషన్లు కల్పించాలి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** డీఈడితో పాటు బిఈడి విద్యార్హతలు ఎస్ జిటి ఉపాధ్యాయులకు కూడా పిఎస్ హెచ్‌ఎం ప్రమోషన్లు కల్పించాలనీ టిఆర్ టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కోనరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. వారుమాట్లాడారు. గత 20,25 సంవత్సరాలుగా ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయులు గా విద్యా బోధన చేస్తు, ప్రాథమిక స్థాయి వృత్యంత శిక్షణ ఎప్పటికప్పుడు పొందుతూ, వీరంతా కూడా అప్పటి నిబంధనల మేరకు బీడీ విద్యార్హతలతో ఉపాధ్యాయ వృత్తిలో చేరారని, కానీ ప్రస్తుతం వీరికి పీఎస్ హెచ్‌ఎం పదోన్నతులలో డీఎడ్ లేని కారణంగా పిఎస్ హెచ్‌ఎం ప్రమోషన్ నిరాకరించడం వలన ఎస్జిటి ఉపాధ్యాయులు నిరాశకు గురయ్యారన్నారు. టిఆర్ టిఎఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, కోనరావుపేట మండల అధ్యక్షులు గాజెంగి విష్ణు, మండల ప్రధాన కార్యదర్శి సుల్తాన్ రాజు, స్టేట్ కౌన్సిలర్ గోలి రాధకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలు అందించాలి



**ప్రజాపక్షం/వీర్నపల్లి:** ప్రజలకు అందుబాటులో ఆధార్ సేవలు అందేలా మండల కేంద్రంలో శాశ్వత ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ మీడియా ముఖంగా కోరారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని అవసరాలకు ఆధార్ కార్డ్ కీలకంగా మారిందని, బయోమెట్రిక్ అప్డేట్, మొబైల్ నంబర్ అనుసంధానం, కొత్త ఆధార్‌కార్డ్ వంటి సేవల కొరకు అందుబాటులో ఆధార్ సెంటర్ లేక జిల్లా కేంద్రానికి వెళ్లి మారుమూల గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా కేంద్రంలోని ఆధార్ సెంటర్లలోకి వెళ్లే ప్రజలు సమయం సరిపోక గంటల కొద్ది నీరీక్షిస్తు సమయం వృధా చేసుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం చొరవతీసుకుని మండల ప్రజలకు అందుబాటులో ఆధార్ సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సిరిసిల్ల నియోజకవర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య,గజ్జెల ఆశోక్,గజ్జెల భూమరాజు, మల్యాల నవకాంత్ , గజ్జెల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం వెంకటేష్‌గౌడ్‌కు అభినందన

**ప్రజాపక్షం/కోరుట్ల:** కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ జన్మదినం సందర్భంగా కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. జువ్వాడి నర్సింగరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సిఎంఆర్‌ఎఫ్

**ప్రజాపక్షం/కోరుట్ల:** అనారోగ్య సమస్యల వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నర్సింగరావు తన చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మంగపేటలో వనమహోత్సవం

**ప్రజాపక్షం/గంగాధర:** వనమోహత్సవ కార్యక్రమంలో భాగంగా గంగాధర మండలం మంగపేట గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం మొక్కలు నాటారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, మండల మహిళా బ్లాక్ విభాగం అధ్యక్షురాలు తోట సంధ్య, పంచాయతీ కార్యదర్శి అఖిల్ పాల్గొన్నారు.

## ముత్తడి పోచమ్మ సన్నిధిలో ఆది శ్రీనివాస్

**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ పట్టణం తూర్పువాడ మున్నూరుకాపు కులస్తులు ముత్తడి పోచమ్మ అమ్మవారికి బోనాలు సందర్భంగా శుక్రవారం అమ్మవారిని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌దర్శించుకున్నారు. మున్నూరు కాపు సంఘం నాయకులు కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, తోట రాజు, కొండ శేఖర్, బొందిల మహేష్, కూరగాయల ఆగయ్య,మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్‌కనికరపురాకేష్,డైరెక్టర్ ఖమ్మం గణేష్, మాజీ కౌన్సిలర్ తూము మధు పాల్గొన్నారు.

## ఇప్ప శ్రీనివాస్‌రెడ్డిపై పాడిన పాట ఆడియో సిడి ఆవిష్కరణ

**ప్రజాపక్షం/చొప్పదండి:** ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అనుచరుడు, చొప్పదండి మండల కాంగ్రెస్‌అధ్యక్షుడు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్‌రెడ్డిపై రచించి పాట పాడిన 'ఇప్ప శీనన్నే పేదోల్లకు నేస్తం' అనే ఆడియో సిడిని శుక్రవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు ఆద్వర్యంలో పార్టీ కార్యాలయంలో నాయకులు,కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్, సీనియర్ నాయకులు గుర్రం రమేష్, కడారి శంకర్, మావురపు రాములు, అనుమాండ్ల సత్యం, పెరుక శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, ఎస్‌కె మస్తాన్, జక్కుల జనార్థన్, బందారి రాజేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.